నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 23 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 23, 2023
HYDERABAD
పేజీలు : 8
PAGES

## కాకాకు ఘననివాళి

బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటస్వామి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

4





బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర కమిషనరేట్ వార్షిక నివేదికను విడుదల చేస్తున్న సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ తదితరులు

## 50 లోకల్ రైళ్లు రద్దు

హైదరాబాద్, సికింద్రాబాద్ సబర్బన్‌లో తిరిగే 50 ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేసినట్లు ఎస్‌సీఆర్ అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. వివిధ పనుల నిర్వహణ కారణంగా రెండు రోజులు (శుక్ర, శనివారం) లోకల్ సర్వీసులను రద్దు చేశామన్నారు.

-సిటీబ్యూరో, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ)

# డ్రగ్స్ వాడినా.. అమ్మినా ఊరుకునేది లేదు

నగర కమిషనరేట్ వార్షిక నివేదిక-2023 విడుదల

## హైదరాబాద్‌లో పెరిగిన నేరాలు

శిక్షల శాతమూ రెట్టింపు .. రికవరీలోనూ పెరుగుదల

చట్టాన్ని గౌరవించే వారితోనే ఫ్రెండ్లీ పోలీసింగ్

సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



2

డ్రగ్స్ వాడినా.. విక్రయించినా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు . 'చట్టాన్ని గౌరవించే వారితోనే ఫ్రెండ్లీ పోలీసింగ్, అతిక్రమిస్తే కఠినంగా ఉంటాం' అని స్పష్టం చేశారు. నగరంలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగిందని, శిక్షల సంఖ్య కూడా పెరిగాయని వెల్లడించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర కమిషనరేట్ వార్షిక నివేదిక -2023ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ ఏడాది మొత్తం సిటీలో 22,214 కేసులు నమోదయ్యాయని, గతేడాది వీటి సంఖ్య 21,381గా ఉందన్నారు. రికవరీ శాతం గతేడాది 60.07 శాతం ఉంటే.. ఈ సంవత్సరం 74.15 శాతం పెరిగిందన్నారు. 7,137 కేసులను పరిష్కరించగా, అందులో 4,465 కేసుల్లో శిక్షలు పడినట్లు చెప్పారు. హెచ్‌న్యూ ఆధ్వర్యంలో 83 కేసులను ఛేదించామన్నారు. ట్రాఫిక్ విభాగంలో 37,866 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు.

- సిటీబ్యూరో, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ)

## ఒకే రోజు 9 కరోనా కేసులు



సిటీబ్యూరో, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో శుక్రవారం ఒక్కరోజే 9 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ కొవిడ్ బులిటిన్‌లో వెల్లడించింది. హైదరాబాద్ జిల్లా పరిధిలో 8, రంగారెడ్డి పరిధిలో ఒక కేసు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

## బల్దియా బడ్జెట్ ₹6500 కోట్లు!

సిటీబ్యూరో, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): బడ్జెట్ ముసాయిదాపై జీహెచ్‌ఎంసీ కసరత్తు చేస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రెండు కేటగిరీల బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నది. జీహెచ్‌ఎంసీ నిధులకే చెందిన బడ్జెట్‌ను 'ఏ' కేటగిరీగా, ఇతర సంస్థల నుంచి అందే నిధులను 'బీ'గా చూపనున్నది. 2023-24 సంవత్సరానికి బడ్జెట్ రూ. 6,224 కోట్లుగా చూపగా.. వచ్చే బడ్జెట్ కూడా దాదాపు రూ. 6500 కోట్ల మేర ఉండేలా సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. రెవెన్యూ ఆదాయం, ఖర్చులు, సర్‌ప్లస్ రెవెన్యూ, క్యాపిటల్ రెసిప్ట్స్, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్, ప్రాపర్టీ ట్యాక్స్ ద్వారా రాబడి, పట్టణ ప్రగతి, టౌన్ ప్లానింగ్ ద్వారా వచ్చే ఆదాయం, అప్పులు, ఇతర ఆదాయం తదితర అంశాలపై పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారు. బడ్జెట్ ముసాయిదాను తొలుత స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదం తీసుకోనున్నారు. తర్వాత మేయర్ అధ్యక్షతన జరిగే కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టి బడ్జెట్‌ను ఆమోదించిన తర్వాత ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించనున్నారు. అయితే బడ్జెట్ ముసాయిదాపై కసరత్తు చేస్తున్నప్పటికీ ..తొలుత ఆమోదం పొందే స్టాండింగ్ కమిటీ ఎన్నిక అంశం నేటికీ తేలకపోవడంతో అధికారులు ఏ విధంగా వ్యవహరిస్తారోనన్నది వేచి చూడాల్సిందే.







సమావేశంలో మాట్లాడుతున్న బల్దియా కమిషనర్ రోనాల్డ్ రాస్

## టాప్-100 బకాయిదారులపై దృష్టి పెట్టండి

సిటీబ్యూరో, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): సర్కిళ్ల వారీగా వంద శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలని కమిషనర్ రోనాల్డ్ రాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆస్తిపన్ను వసూళ్లపై అడిషనల్, జోనల్, డిప్యూటీ కమిషనర్లు, ఏఎంసీలతో కమిషనర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నగరవ్యాప్తంగా 18.9 లక్షల ప్రాపర్టీల్లో ఈ నెల 20వ తేదీ నాటికి రూ.1208.35 కోట్ల ఆస్తిపన్ను సేకరించామని వెల్లడించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆస్తిపన్ను వసూళ్లను ఫిబ్రవరి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. సర్కిళ్ల వారీగా ఆస్తిపన్ను బకాయిలు కట్టలేని వారి జాబితాను పరిశీలించి వసూలుకు చర్యలు తీసుకోవాలన్నారు. టాప్- 100 పన్ను బకాయిదారులపై దృష్టిపెట్టాలని, రోజు వారీ వసూళ్లపై సమీక్ష చేయాలని ఆదేశించారు.